# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 2.9.2014.

వరంగల్‌లో కాళోజి కళా కేంద్రం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కళా కేంద్రానికి కాళోజి శత జయంతి సందర్భంగా ఈ నెల 9న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు స్వయంగా శంకుస్థాపన చేయనున్నారు.

హన్మకొండలోని బాల సముద్రంలో మూడెకరాల స్థలంలో ఈ కళా కేంద్రాన్ని నిర్మిస్తారు. అందులో అతిపెద్ద కాళోజి విగ్రహం, ఉద్యానవనం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి తరహాలో ఈ కళా కేంద్రం ఉండాలని, కేవలం సాంస్కృతిక, కళా ప్రదర్శనలకే కాకుండా వివాహాలు, ఇతర సమావేశాలకు కూడా ఉపయోపడే విధంగా డైనింగ్ హాల్‌తో కూడిన ఆడిటోరియం నిర్మించాలని ముఖ్యమంత్రి చెప్పారు. దాదాపు 2000 మంది కూర్చునే విధంగా అత్యంత అధునాతనంగా ఆడిటోరియం నిర్మించాలని, డిజైన్ రూపొందించడం కోసం మంచి ఆర్కిటెక్ట్‌ను నియమించాలని కూడా ఆదేశించారు. కాళోజి శతజయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి సచివాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. హన్మకొండ కాళోజి కళా కేంద్రంలో కాళోజి ఫౌండేషన్ కార్యక్రమాలు నిర్వహించడానికి కూడా స్థలం కేటాయించాలని సిఎం చెప్పారు. ఉదయం వరంగల్‌లో జరిగే కార్యక్రమాలలో పాల్గొన్న తర్వాత సాయంత్రం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే శత జయంతి ఉత్సవాలలో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కెవి.రమణాచారి, సాంస్కృతిక కార్యదర్శి బిపి.ఆచార్య, సిఎంఒ ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగ్‌రావు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రాళ్లబండి కవితా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టూ సిఎం